# కాలసుందరి యిచ్ఛాకాలు

పాలసముద్రం మీద శేషతల్పశాయి పడుకునివున్నాడు. భార్యాలక్ష్మీదేవి యెవరినో కరుణించటానికి వెళ్లింది కౌమోదక అనేశంఖ, సుదర్శనుడనే చక్రం నందకరునే గదా శేషునికి మూడు వేపులానిలబడి స్వంత ఘోష వినిపిస్తున్నారు శేషశాయి నవ్వుతూ కళ్లుమూసుకుని వింటున్నాడు.

బాగామేకప్ చేసుకున్న కాలసుందరి నవ్వుతూరావటం నిలబడివున్న ముగ్గురూ చూశారు షాంపూ వాడటం వల్ల పట్టు లాంటి తుమ్మెదరెక్కల్లాంటి జుట్టు విరియబోయటంవల్ల వెన్నంటా కప్పటమేగాక, గాలికీ యెగురుతున్నది. అప్పుడదిఫాషన్. అడ్డులేకుండా వనచేస్తున్నది కాలసుందరి,

ఇహ అయినట్టే సుదర్శనం! శేషశాయి యిహమనమాట చెవినవేసుకోడు కాలసుందరి మనమాట విననీయదు ఆమెకా నేర్పున్నది. బాగా నవ్విస్తూ ఆపకుండా యిచ్చకాలాడుతుంది. శాయి సమర్థతా గొప్పతనం పర్థిస్తుంది, మనం వెళ్లిపోదాం రండి. అన్నాడు రేమోకుడు. తక్కినిద్దరు ఔనన్నట్టు తలలూపారు. మారుమాటలేకుండా అతన్ని అనుసరించారు.

స్త్రీకంఠస్వరం వినిశాయి కళ్లువిప్పాడు కాలసుందరి, శేషుని తాకకుండా దగ్గర్లో నిలబడి చెప్పుకెళ్తున్నది నవ్వుతున్నాది. చేయిలాడిస్తున్నాది.

హరీ! శాయీ! ఏదొంగనిద్రానువ్వూ నాకు తెలుసులే. నన్నుముందే యెంగేజ్ చేసి, కంసుడి యిగోపెంచేశావు అది, నీలీల నన్ను కంసమహారాజు యెనిమిదవ బిడ్డ ని అ తలచి

వీనివల్ల చావున్నదని, నన్నుపట్టుకుని ఆకాశంలో కెగ్రేసి శక్తితో నరకాలని చూశాడు నేను వాడి అజ్ఞానం చూసి నవ్వుతూ మహామాయారూపంలో ఆకాశంలో కనపడి, ఒరే! నిన్ను చంపే వాడు వ్రేపల్లెలో పెరుగుతున్నాడు, నీకువాడిచేతిలో చావు తప్పదు నేనువాడిసోదరినే వాడితత్త్వం తెలుసునాకు అన్నాను. కంసుడు మృత్యువును జయించగలననే నమ్మకంతో, మోసం గ్రహించి, చెల్లెల్ని బావనూ, నిజంగా కారాగారంలోవుంచి, నీవనిబట్టాడు. శకటా, కాకా, పూతన తృణావర్తనుడు, వ్రేపల్లె వెళ్ళినవారు తిరిగిరానేలేదు నీవేమో పెరుగుతూ నేవున్నావు. అయినాకంసుని యిగో వానిని లొంగదీయగా, చేజేతులా మృత్యువునాహ్వానించాడు. ధనుర్యాగం చూడరమ్మని నిన్నూ బలదేవునీ రప్పించాడు. ఇగోమారుపేరేకంస మధురానగరమే దేహం,

యేంపని మీదవచ్చావు కాలసుందరీ? దేనికిత్తైరుపోస్తున్నావు? యేంకావాలీ కొత్తయేమీ లేదని వచ్చావా? అన్నాడు శాయి నవ్వుతూ.

కాలసుందరి శేషతల్పానికి ప్రదక్షిణాలు చేస్తూ చప్పట్లు కొడుతూ, మరికొన్ని యిచ్చకాలాడింది శేషుడు 'అవునుఅవును" అంటూ తలలూపుతూ నవ్వుతున్నాడు.

కంసుడెంత చెడ్డపేరు తెచ్చుకున్నా వాడియిగోదింపేయటానికి హరిస్వయంగా వచ్చాడు. ఔనా శేషూ!

దీని వాచాటతకు బ్రేక్‌వేయటం కష్టమే వాగానీ అనుకుంటూ కలువరేకులంటి కళ్లుమూసుకున్నాడు.

మానవులెంత అజ్ఞానులు హరీ! తామేదో చేయగలమను కుంటారు శాయీ! చేశామని గూడా అనుకుంటారు. అధర్మం గెలుస్తుందనుకుంటారు. దేవుడంటూ ఒకడున్నాడని గుర్తేరాదు. యేరీ దుర్యోధన దుశ్శాసనులు, ఇంటికోడలు ద్రౌపదిని, సభలో వివస్త్రనుగా చేయగల మగధీరులమనుకున్నారు, నీవిచ్చిన మాయావస్త్రాలు లాగలేక దుశ్శాసనుని చేతులు బలహీనమై కుప్పన కూలబడ్డాడు దుర్యోధనుని పతనానిని నాంది పలికింది విధి.

అలాగే వో తల్లి తనకొడుకును చదివించానుగనక వాడు తాను యెన్నిక చేసిన దానినే పెళ్ళాడి, తనగుప్పిట్లోవుండాలని ఆశించింది. తండ్రేమో తాను అవినీతిని అధర్మాన్ని పారద్రో లగననుకుని, ఇగో పెంచుకున్నాడు. నేను నేను అనే మాయ లోకినడిచాడు! హత్యచేసినవాడికి వురితాడుపడకుండా చేశాను. అప్పిల్లోపీకలవరకు మునిగిన వానిని పైకి లేవనెత్తాను నేను అని విర్రవీగుతుండగా, శాయీ! అహాహా! పిట్టపోరూ పిట్టపోరూ పిల్లితీర్చినట్టు నువ్వేమో అకొడుకును ట్రిక్‌స్టర్‌గా మార్చేసి అంతాతార్లు మారుచేశావు. కొడుకు తమగుప్పిట్లో యిమడక పోగా సంప్రదాయాన్ని, సన్నంతనాన్ని ధిక్కరించాడని, తమను మోసగించాడని తెలిసి. హరిమాయ అని తెలుసుకోలేక, యిద్దరూ తిట్లకూ దూషణలకూ లంకించుకున్నారు అని వకావక నవ్వింది కాలసుందరి. శకుడూ నవ్వాడు.

ఇలాటి వేన్నో శాయీ! గర్వభంగం చేయటం నీకు హాబీ. వత్సలను లక్ష్మణకుమారునకివ్వాలని మీఅన్న ప్రయత్నిస్తే, నువ్వు చేసిన అల్లరేనా? ఘటోత్కచుడు వత్సల రూపంలో

యింటోచేరి పెళ్లంతా రసాభాసచేశాడు మాయాబజార్ సృష్టించి గొప్ప వినోదమిచ్చారు మీఅన్న అదంతా నీమాయ అని గుర్తించక నువేవేశావిదంతా. అన్నాడు నిను.

నేనసలు వూళ్లోలేను అన్నా. నువేమోనం తెలుసుకో లేవు చెవితేవినవు సుభద్ర పెళినాడూ యిలాగే అయింది. వాడెవడో మోసగాడు, దొంగ యోగి పెళ్లిడొచ్చిన సుభద్రమ వారి పరిచర్యకి పెట్టటమేమిటి? అంటే విన్నావుగాదు.

నువ్వందర్ని అలాగే అనుమానిస్తావు. అని కసిరావు అన్నావానాడు శాయీ!

శేషశాయీ! సర్వవ్యాపి! ఒకడు తానుచాలా దయాశాలనీ, ధర్మాత్ముడననీ, ద్రోహిచింతలేదనీ, పరోపకార మంచి శక్తిగలవాడననీ అనుకుంటూ, శాయీ నిజానికి వాడొకపాపం లిఫ్టు, మరియు మెడిల్సకు టీచర్, నిన్నుమరిచాడు, ఇగో పెరగటం చూచుకోలేదు, లోపలేమో యీ అందమైన స్త్రీనూంచి వయసులోవున్నది నామీదబాగా మోహం పెంచుకుని తేలిగ్గా అందుబాటులోకొచ్చిందే. దీనికోరికతీర్చి ఆదరించితే ఆమోహం తీరిపోయి, కామవదిలిపోయి ఉద్యోగం చేసుకుంటూ గౌరవంగా బతుకుతుంది. అనుకుంటూ. ఆహాహా! శాయీ! అసలు ఐడియా యేమనగా యిదిచ్చే సౌఖ్యమెలావుంటుందో చూడాలి అని,

ఓహోహో, శాయీ! అలాటి ఆలోచనలకు నీవేమార్గం వేశావుహరీ? అష్టమహిషులు, పదారువేలగోపికలూ చాలక, కస్తూరాంద్రెంతమందో నీమాయకులోనైనారు. ఔనా?

బాగా డబ్బున్నది, దాన్నదే సపోర్ట్ చేసుకుంటుంది అని తలచావా పాప్యులిస్ట్ కాని ఒకనాడాస్త్రీ నిన్ను నమ్ముకున్నదే, నీవా సంగతి మరిచిపోలేదు.

ఆపాప్యులిస్ట్ యిగో చూస్తే నీకు నవ్వువచ్చించి దయాసాగరుడివిగాదూ కాయీ? పాప్యులిస్ట్ యిగోదింపేయదలచావు. హితుల రూపంలో వెళ్ళిచెప్పావు,

ఆమెజోలికిపోకు ఆమె అలివిగాదు. జెలసీవల్ల అలా ఆరోగ్యంకోల్పోయింది. ఈర్ష్యాసూయలకులొంగి పాడైపోతూ వాటినిజయించాలని తిరుగుతున్నది.

కాని పాప్యులిస్ట్ వినిపించుకోలేదు, నాకా మెడబ్బ మీద లేదు ద్రోహానికాను మరీ విధినబడింగే, ఆశ్రమతొలగిద్దామని చూస్తున్నాను. తొలగగానే తనదోవన తాను పోతుంది. నేనవ్వాకు కలగజేసుకోను అలియిగో బైటబెట్టాడు.

హరిమాయ యెలావుంటుందో చెప్పలేము శుక్రాచార్యుడు రాక్షసగురువు. బలికి రాజగురువు.

అవచ్చినదిహరే బలీ! వాడదిగెది యివ్వవోకు, వాడు చేసేమాయయెలా వుంటుందో చెప్పలేము బలీ! అన్నాడు,

కాని బలి అప్పటికే యిగోలోతలమునకలౌతున్నాడు

గురూ! వచ్చింది హరే అనుకుందాము కాని అరయన్ శ్రీపతి కొప్పుపై, అని పద్యం చదివి, అరాటిచేయి తిరిగి తిరిగి కిందగుటస్. నాచేయి పైనవుడటం గొప్పగాదా గురూ! కారే రాజులు రాజ్యముల్ గలుగవే, వారేరీ సిరిమూటగట్టుకునిపోవం జాలిరే పేరైనన్గలదే అని కవిలాగా పద్యాలు చదివాడు

బ్రాహ్మణ వటువుకు దానమివ్వకుండా ఊమ్మన లేను భార్గవా! అన్నాడు

అలాగే యీపాప్యులిస్టూనూ రాయీ! అనాడు బలియిగో దింపేశావు ఇక్కడా ఆ అందమైనస్త్రీ అలివిగాకుండా చేశావు వైద్యం తిరస్కరించేట్టుచేశావు హితమువినక విర్రవీగ్గేట్టుచేశావు పాప్యులిస్ట్‌ని కొండశిలాగా చుట్టి వాడిని స్వాధీనం చేసుకుని తన యిష్టమొచ్చినట్టు ఆడించాలనే ఐడియాపుట్టించావు వరీ! దాంతో అంతాతెలిసిపోయి రెక్కల కష్టంమీద జీవిస్తున్న పాప్యులిలిస్ట్ మేలొక్కొన్నాడు ఇగో దిగిపోయింది ఆమెను ఆమెకర్మకొదిలేసి బాగుపడ్డాడు అంతా నీదయే రాయీ ఆపాప్యులిస్ట్ అంటేనూ వాత్సల్యమేనీకు

రాయీ! దొంగనిద్ర అని మరికాసేపు కాలసుందరి యిచ్చకాలాడి వెళ్ళిపోయింది శేషరాయి కళ్లువిప్పినవ్వాడు

కథా నిలయం 5245 శ్రీకాకుళం

-)(-)(-